గౌరవ న్యాయమూర్తి శ్రీ ఎస్. రవికుమార్

సిఆర్పి నెం.171/2008

ఉత్తర్వు:

రంగారెడ్డి జిల్లా, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, ఓ.ఎస్.నెం. 1509/2001లోని ఐ.ఎ.నెం.5423/2006లో 01-12-2007లో జారీ చేసిన ఉత్తర్వును ప్రశ్నించుచూ ప్రస్తుత రివిజన్ దాఖలు చేయబడినది.

**2.** పైన పేర్కొన్న దావాలో, ప్రస్తుత పిటిషనరు వాది, మరియు, ఆస్తి పన్ను, డిమాండ్ నోటీసులు కరెంటు బిల్లులు, నీటి బిల్లులు మరియు కమిషనరు నివేదిక యొక్క ధృవీకరించిన ప్రతి వంటికొన్ని పత్రములను, పొరపాటున ఆ సాక్ష్య పత్రములను వేయలేకపోయినట్లుగా వాదించుచూ, మరియుతన క్లెయిమ్ ను రుజువు చేసుకొనుటకు అవి అవసరమనియు, వాటిని తీసుకోవాలని ఆమె పైన పేర్కొన్న ఐ.ఎ.ను దాఖలు చేసెను.దాఖలు చేయాలని కోరుతున్న అన్ని పత్రములు కృత్రిమంగా తయారు చేయబడినవి మరియు అవన్నీ కూడా దావా వేసిన తర్వాతివనియు మరియు వాటిని స్వీకరించరాదని, వాదించుచూఅటువంటి దరఖాస్తును ప్రతి ప్రమాణ పత్రమును దాఖలు చేయుచూ, ప్రతివాది వ్యతిరేకించెనుఈ వాదనలపై, అన్ని పత్రములు దావా వేసిన తర్వాతివని, మరియు పిటిషనర్లు వేసిన కొన్ని రశీదులు, 2003, 2004 మరియు 2005 సంవత్సరాలవనియు, మరియు ఈ పత్రములను ఇంతకు ముందు వేయకపోవడానికిఎటువంటి సంతుప్తికర కారణములను ఇవ్వలేదని మరియు ఈ విషయంపై

అభిప్రాయ పడుతూ కోర్టు దరఖాస్తును కొట్టివేసినది, దీని వలన, బాధితుడైన వాది ప్రస్తుత రివిజన్ ను దాఖలు చెసెను.

3. నోటీసు అందుకున్న మీదట కూడా మొదటి ప్రతివాది వ్యక్తిగతంగా గానీ, లేక ఏ న్యాయవాది ద్వారా గాని హాజరు కాలేదు.

4. 09-10-2015 తేదీన 2వ ప్రతివాదికి వ్యతిరేకంగా రివిజన్ కొట్టి వేయబడినది

5. పిటిషనర్ల న్యాయవాది ఆలకించబడినాడు

6. డిక్రీ ద్వారా ఇవ్వబడు శాశ్వత నిరోధాజ్ఞ కొరకు దావా దాఖలు చెయ్య బడినదనియు మరియు పిటిషనరు యొక్క చట్టబద్ధమైన మరియు స్వాధీనమును రుజువు చేసుకొనుటకు, ఆమె పన్ను రసీదులు, కరెంటు బిల్లులు, డిమాండ్ నోటీసులు, నీటి బిల్లులు, మరియు ధృవీకృతకమీషనరు యొక్క నివేదిక ప్రతి, ప్రతివాదులు వేసిన ఎదురు దావాలో, ఆమె దాఖలు చేసెనని పిటిషనరు యొక్క న్యాయవాది నివేదించెను.ప్రమాణ పత్రంలో పొరపాటు కారణంగా ఈ పత్రాలను సమర్పించలేకపోయెనని స్పష్టంగా పేర్కొనబడినది.రివిజన్ పిటిషనరు తరపున ప్రమాణ పత్రము వేయగా, ప్రతివాది నుండి ఎటువంటి ప్రతి ప్రమాణ పత్రము దాఖలు కాలేదు, న్యాయవాది ధృవీకరించిన లాంఛనంగా కౌంటర్ మాత్రమే దాఖలైంది, కానీ విచారణ కోర్టు ఈ విషయాన్ని గమనించకుండా ఈ పత్రాల్ని గతంలో వేయకపోవటానికి ఎటువంటి కారణాలను చూపలేదని రికార్డు చేసింది.దరఖాస్తును పరిగణించకపోవటానికి మరో కారణం సాక్ష్య పత్రాలు తర్వాత సంవత్సరాలకు చెందినవని, అందువలన వాటిని స్వీకరించలేము.పత్రాలను స్వీకరించు దశలో, న్యాయస్థానము పత్రము

యొక్క స్వీకరణ యోగ్యతను నిర్ణయించజాలదు, గుర్తులు వేయు సమయంలో మాత్రమే, ఇరు పక్షముల నివేదనలు పరిగణించిన మీదట జరుగవలెను వాటిని ఫైల్ లోనికి స్వీకరించే సమయంలోనే క్రింది కోర్టు అటువంటి అభిప్రాయాన్ని నమోదు చేసినట్లు కంపించుచున్నది, అది నా అభిప్రాయములో సరైన విధానం కాదు.

**7.** రికార్డులోని పత్రములను పరిశీలించిన మీదట, రికార్డులోని పత్రాల్ని సరిగా పరిశీలించకపోవటంలో విచరణ కోర్టు పొరపాటు చేసిందని, నా యొక్క పరిగణించిన అభిప్రాయము పిటిషనరుకు ఒక అవకాశం ఇచ్చి ఉండాల్సిందని, మరియు ఇటువంటి స్వల్ప పొరపాటు ఈ కారణంగా, 2001 సంవత్సరానికి చెందిన దావా నేటి వరకు అపరిష్కృతంగా ఉన్నది.

**8.** ఈ కారణాల వలన, ఈ రివిజన్ స్వీకరించబడినది మరియు 01-12-2007 తేదీ సవాలు చేయబడిన ఉత్తర్వు రద్దు చేయబడినది మరియు గుర్తింపులు వేయు సమయంలో, చట్ట ప్రకారం పత్రముల స్వీకరణ యోగ్యతను విచారణ కోర్టు పరిశీలించి, దావాను వీలైనంత త్వరగా పరిష్కరించవలెను

**9.** దీనికి కొనసాగింపుగా, ఇతర పిటిషన్లు ఈ రివిజన్లో ఏవైనా అపరిష్కృతంగా ఉన్నట్లయితే అవి కొట్టి వేయబడినవి.

*న్యాయమూర్తి ఎస్.రవి కుమార్*

తేదీః 21.03.2016